
# అడ్డా



- కొలనుపాక మురళీధరరావు

మార్గశిర పుష్య మాసాలలో చలి కొంచెం ఎక్కువగానే వుంటుంది. దాన్ని భరించాలనుకుంటే వేడి వేడిగా గొంతులో జారబోసుకోవాలని వుంటుంది. అసలే రెక్కాడితే గాని డొక్కాడని రోజులు. మారాజులంటే చలి బారినుండి ఏ బారులోకో దూరుతారు. మరి మాబోటి వాళ్ళకు సారా పొట్లాలేగతి. ఈమధ్య కల్తీ సరుకొస్తుందంట. కక్కుర్తి పడితే అసలు శాల్తీ గల్లంతైతది. రేపైన పొద్దుగల్ల అడ్డమీదకి పోవాలె ఏ మేస్త్రీకైన మస్కాకొట్టి వారం పని దొరకేటట్టు చూసుకోవాలి అని స్వగతంలోనే నిద్రలోకి జారాడు పోశయ్య. పల్లెనుండి బతకటాన్కి బస్తీకొచ్చిండ్రు పోశయ్య, యాదయ్య, రోశయ్యలు. ఊర్లో నుండి తరుముకొస్తుంది కరువు. వయసులోనున్న పోరగాళ్ళు పొల్లలు బస్తీల అడ్డమీది ఆశతో వూళ్ళు వదులుతున్నారు. కారాశపెట్టు మా వూరి లతీఫ్ మేస్త్రీ. అరె పోరగాడా ఈడ వుండి ఏంచేస్తావు నాతో రా ఏడనన్న పని ఇప్పిస్తా అనగానే మస్తాను సాబు, ఏసోబు లతీఫ్ ఎంబడి బస్తీకి వచ్చింద్రు.

తెల్లారినట్టుంది.. ఆదరాబాదరగా మొగం కడుక్కొని ఇంత చాయి తాగి ముసల్ది యిచ్చిన టిఫిన్‌బాక్స్ పట్టుకొని అడ్డామీదికి వచ్చేసరికి ఎనిమిదైంది. ఏం పోశన్నా బాగున్నావే పలకరించాడు రోశయ్య. ఏం బాగే. ఈడ కూడ పోటీ వుంది. మేస్త్రీకి కాకాపట్టాలె. వాడికిష్టమైనోడ్ని పనికి తీసుకెళ్తడు. నిరాశతో పోశయ్య తుండు చేతుల్లోకి మార్చుకుంటూ జవాబిచ్చాడు. ఏందో పోశన్నా. నీకోటి చెప్పనా నా అనుభవం... అడ్డా మీద కూలోళ్ళం మనం. మేస్త్రీ దయతలచాలి. వాడిచ్చిన కూలి తీసుకోవాలి. వాడు డెబ్బైఎనబై మాట్లాడి మన చేతుల్లో అరవై పెడ్తడు. ఇదేందన్నా అంటే అది అంతే. ఇష్టముంటే తీసుకో లేదంటే... మొగం అటు తిప్పుకుంటాడు. మరి ఆడోళ్ళకాడ ఏం చెబుతాడు అమాయకంగా అడిగిండు ఏసోబు. వరే, పిచ్చోడా పొల్లలకు ఒక రేటు, ఆడోల్లకో రేటు చెబుతాడు. ఆ యిషయాలు నీకెందుకురా. నీకిచ్చే కూలి నీవు చూసుకోరాదు. ఈమాత్రం పని దొరుకుతున్నందుకు సంతోషం అన్నాడు మారయ్య.

అడ్డ గడబిడగుంది. తొమ్మిది తొమ్మిదిన్నరవుతుంది. సైకిళ్ళ మీద కొందరు, ఆటోలనుండి దిగుతున్నవారు కొందరైతే తట్టలు, బుట్టలు, పారలు, గడ్డపారలు, ఇంకా కొందరు టిఫిన్ డబ్బాలతో చేరుకుంటున్నారు. మేస్త్రీలవైపు ఆశగా చూస్తున్నారు. బడుగు జీవులకు బతుకుబండికి బాట అడ్డ. ఒక్కసారి అడ్డలో నిలదొక్కుకుంటే ఆ పూట గడిచినట్టే. ఒక్కొక్క మేస్త్రీ వచ్చి తనవెంట కొందరిని పనికి తీసుకపోతుండు. మరి ఏళ్ళ దాటిపోతుంది. ఒక్కొక్కరే పోతుండ్రు. గుండెల్లో గుబులౌతుంది. మొగంతుడ్చుకొని అటుగిటు చూస్తుండు రాజయ్య.

రాజయ్య ఈమధ్యనే బస్తీకొచ్చిండు. రాజపేటలో ఒక ఎకరం చెల్క, అర ఎకరం పొలం వుంది. కాలాలు లేక చెరువు ఎండి, పొలాలు, పంటలు దెబ్బతిని, గుండె బేజారుతో పొట్టచేతపట్టుకొని బస్తీకొచ్చిండు. వచ్చిండు కాని ఇంకా ఎవరితో పరిచయం చేసుకోలేదు. ఇంతలో... ఏయ్, కూలికి వస్తావా అంటూ స్కూటర్‌మీద కూర్చొని అడిగాడు రాజయ్యను. వస్త అంటూ దగ్గరగా వచ్చాడు రాజయ్య. ఏం పనిచేస్తవ్ అని వచ్చిన వ్యక్తి ప్రశ్నించగా... ఏం పనిచేస్తే ఆ పనిచేస్త.

ఎంతియ్యాలి? మీకు తెల్వుగదాసార్. యాభై ఇస్తాను. ఇంటి ముందు మట్టిగడ్డ తవ్వి సాబుచెయ్యాలి అనగానే అదేం సార్. మొగోళ్ళకు రోజుకు డెబ్బై ఇస్తారుకదా మరి మీరేంది? అన్నాడు రాజయ్య నీ యిష్టమంటే రాలేకపోతే లేదు అన్నాడా వ్యక్తి.

అప్పటికే అడ్డా ఖాళీఅయింది. బెట్టుచేస్తే ఈ కూలి కూడా దొరకదనుకొని అరవై యివ్వండి అన్నాడు రాజయ్య. పని చూసి ఇస్తాలే. ఎనక కూర్చో అని స్కూటర్ వెనుక కూర్చుండబెట్టుకొని సందులు గొందులు తిరిగి ఓ యింటి ముందు ఆపిండు. స్కూటర్ దిగి, ఈ గడ్డ తవ్వి ఆడపోయి, ఆ తర్వాత సదనుచేసి నీళ్ళు చల్లు. ఆ ... తెల్సిందా అన్నాడు స్కూటరిస్టు. గడ్డపార, పార తట్ట ఇవ్వండి సారు పని మొదలుపెడ్తా అన్నాడు రాజయ్య. అదేంటి ఎనుకటికో మంగలాయన క్షౌరానికొచ్చి కత్తెర మరచాడంట. ఆ సామాన్లు నీవే తెచ్చుకో అన్నాడు ఇంటాయన. అదేంది సారూ... నేను తెచ్చుకోవాల్నా. నాకసలే ఊరుకొత్తా. నాకెవరిస్తారు. అని రాజయ్య అంటుండగానే, ఇంట్లోనుండి ఒకామె బయటికొచ్చి కూలోడితో నీకేందిరా, పదకొండవుతుంది. పని మొదలుపెట్టమను అంది. ఏందమ్మగోరు, మీరు సామాన్లు ఇప్పిస్తే నేను పనిచేస్త అన్నాడు రాజయ్య. బాగోతులాడేందుకు వచ్చినావ్. నక్రాల్ చేస్తున్నావ్ అంటు గదమాయించింది ఆ పెద్దమ్మ. ఇంట్లోనుండి మరొకామె వచ్చి అత్తయ్యా, వాడేదో పల్లెటూరి రకం ఉన్నట్టుంది. ఆ మూలనున్న సువ్వ ఇవ్వండి. మట్టి తవ్వి పోస్తాడు. కాళ్ళతోనో, చేతుల్తోనో సరిచేస్తాడు అంది. ఆమె బహుశా ఆ ఇంటి కోడలు కావచ్చు.

అప్పటికే సూర్యుడు నెత్తిమీదికొస్తుండు. తలకు తుండుగుడ్డ చుట్టుకొని మూలనున్న ఇనుప సువ్వ తీసుకొని గడ్డను తొవ్వడం మొదలుపెట్టిండు రాజయ్య. కడుపు నకనకలాడ్తుంది. గడ్డజూస్తే గుట్టలాగుంది. చేతులు తీపులు పుడ్తున్నాయి అనుకుంటూ సారూ, ఒక పది రూపాయలివ్వండి అన్నం తెచ్చుకోలేదు. చాయి తాగి వచ్చి మళ్ళీ మొదలెడతాను అని వినయంగా అడిగాడు రాజయ్య. గింత పని కాలేదు అప్పటినుండి ఏంచేస్తున్నవ్. కూలిదండగ, ఇట్లాచేస్తే పదిరోజులు పట్టేట్టుంది. రాజయ్య ఆ మాటలు వినిపించుకోలేదు. సారూ, ఒక పది రూపాయలివ్వండి. కడుపు కాలుతుంది. పొద్దుననంగ వచ్చిన అన్నం తెచ్చుకోలేదు అన్నాడు. ఏంటీ పది రూపాయలివ్వాలా, పని అయినంక పైసలు ఇస్త. అసలే నీవు

రాజయ్య ఈమధ్యనే బస్తీకొచ్చిండు. రాజపేటలో ఒక ఎకరం చెల్క, అర ఎకరం పొలం వుంది. కాలాలు లేక చెరువు ఎండి, పొలాలు, పంటలు దెబ్బతిని, గుండె బేజారుతో పొట్టచేతపట్టుకొని బస్తీకొచ్చిండు. వచ్చిండు కాని ఇంకా ఎవరితో పరిచయం చేసుకోలేదు.

★ మామిడి పట్ట, అర్జున, రేగు, నేరేడు పట్టలను సమంగా తీసుకుని ఆరు గ్రాముల చూర్ణాన్ని తేనెతో కలిపి దీనిని ఆవుపాలతో రోజుకు రెండుసార్లు సేవిస్తే రక్తాతిసారం తగ్గుతుంది.

